తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
03 ఫిబ్రవరి 2026
పేజీలు : 12

# గుర్తు కేటాయింపులో జాగ్రత్త



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 2 జనం సాక్షి

ముస్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పోటీ చేయబోయే అభ్యర్థులకు గుర్తు కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఉపసంహరణ, గుర్తుల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ముస్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ వేసి పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులు స్వయంగా వచ్చి ఉపసంహరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. అలా కాకుండా ప్రతిపాదిత వ్యక్తి లేదా ఏజెంట్ ఉపసంహరణ పత్రం సమర్పించినట్లయితే, అధికారులు తప్పనిసరిగా అభ్యర్థికి ఫోన్ చేసి నిర్ధారించుకోవడమే కాకుండా పత్రాలపై ఉన్న సంతకాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అభ్యర్థుల ఉపసంహరణకు మంగళవారం మధ్యాహ్నం 3:00 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఈ సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపసంహరణలు అంగీకరించబడవని తెలిపారు. ముస్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పోటీ చేయబోయే అభ్యర్థులకు గుర్తు కేటాయింపు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు అభ్యర్థులతో సమావేశం నిర్వహించి, వారికి ఎన్నికల గుర్తులను కేటాయించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోలింగ్, కౌంటింగ్ కు సంబంధించి అభ్యర్థుల ఏజెంట్లందరికీ, అవసరమైన గుర్తింపు కార్డులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఒక అభ్యర్థికి ఒక ఏజెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ తమకు కేటాయించిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి నియమ నిబంధనలు తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న రిటర్నింగ్ ఆఫీసర్లు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారమ్-12 ని నింపి వెంటనే సమర్పించాలని సూచించారు. అర్హులైన వారు ఈ నెల 8వ తేదీన తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకో వచ్చున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, టీ వో టి శ్రీనివాసులు, ఆర్వోలు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ...

# అప్రమత్తం ఉండాలి

## ముస్సిపల్ ఎన్నికల భద్రతా చర్యలపై సమావేశం

## జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 02(జనం సాక్షి): జరగనున్న మహబూబ్‌నగర్ ముస్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ ముస్సిపల్, దేవరకద్ర మునిసిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో, జిల్లా పోలీస్ శాఖ ముందస్తు చర్యలపై దృష్టి సారించింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఎస్పీ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ డి. జానకి,సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, సాధారణ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది కేటాయింపు, గస్తీ, చెక్‌పోస్టులు, సీసీటీవీ పర్యవేక్షణ తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. అదేవిధంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలు, క్విక్ రెస్పాన్స్ టీములు సిద్ధంగా ఉంచాలని, అసాంఘిక శక్తులపై నిఘా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చీదీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సెల్ డీఎస్పీ గిరి బాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, భూత్పూర్ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ బాలరాజ పాల్గొన్నారు.

# గౌసాబాద్‌లో మద్యపాన నిషేధం

## గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం



**మొగడంపల్లి, ఫిబ్రవరి 2(జనం సాక్షి):** మొగుడంపల్లి మండల పరిధిలోని గౌసాబాద్ గ్రామంలో యువకుల మద్యపానం రోజు రోజుకు పెరుగుతుండటంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని మహిళలు, ఆడవాళ్లు కలిసి గ్రామ సర్పంచ్‌ను కలిసి యువకుల మధ్య మద్యపానాన్ని నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. మద్యపానం కారణంగా యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతూ కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని మహిళలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు చదువు, పనిపై దృష్టి పెట్టలేక భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే అరికట్టాలని మిగతా9లో

# ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు



## హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 (జనం సాక్షి)

జిల్లాలో ముస్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు సంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రావీ ణ్య తెలిపారు. ముస్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కోసం మిగతా8లో

# ప్రభుత్వ అధికారులు నైపుణ్యాలను పెంచుకోవాలి

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## నూతనంగా ఎంపికైన గ్రూప్- అధికారులకు శిక్షణ తరగతులు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనంసాక్షి): ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే ప్రభుత్వ అధికారులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని, పాలనలో సామర్థ్యం పెంపొందించడంలో క్షేత్రస్థాయి పరిశీలన ఆధారిత శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ శిక్షణ కేంద్రంలో హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి శిక్షణ సంస్థ




(ఎంహెచ్ఆర్డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లమల్ల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, స్టడీ టూర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికైన గ్రూప్-1 అధికారుల కోసం ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాపాలనలో అవసరమైన నైపుణ్యాలను మిగతా7లో



## అజ్జమర్రి గ్రామంలో ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహణ

చిలప్ చేడ్,02 ఫిబ్రవరి జనంసాక్షి : మండలంలోని అజ్జమర్రి గ్రామంలో సోమవారం నాడు ఎంఎన్ఆర్ హాస్పిటల్ బృందం వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను నిర్వహించి రోగులకు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి సంబంధించిన వారికి ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించి వెంటనే రోగికి సంబంధించిన మెడిసి అందజేశారు. ఎం ఎన్ ఆర్ హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంప్ ద్వారా జనరల్ మెడిసిన్ జనరల్ సర్జన్ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ ఆప్తమాలజీ పీడియాట్రిక్ ఇఎన్టి డెంటల్ వైద్యులు ఇట్టి క్యాంపులో సంబంధిత వైద్య నిపుణులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యశోద బిక్షపతి, మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, డాక్టర్ అనిల్ జనరల్ మెడిసిన్,డాక్టర్ దీప్తి జనరల్ సర్జన్, డాక్టర్ కళ్యాణి ాదీ్,డాక్టర్ ఫైజల్ ఆర్థోపెడిక్,డాక్టర్ తరుణ్ గైనకాలజిస్ట్, డాక్టర్ చరణ్ ఆప్తమాలజీ, డాక్టర్ మహాల ఈఎన్టి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

**- సర్పంచ్ యెల్లయగారి రాజేందర్ రెడ్డి**



చిలప్ చేడ్,02ఫిబ్రవరి జనంసాక్షి : మండలంలోని శీలంపల్లి గ్రామంలో సర్పంచ్ యెలయగారి రాజేందర్ రెడ్డి తన సొంత నిధులు 65వేల రూపాయలతో నాలుగు వీధుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్లు వేయడం జరిగింది. అలాగే గ్రామంలోని ప్రతి విద్యుత్తు స్తంభానికి 60వాట్స్ బల్బులు 50వేల రూపాయలతో 60బల్బులు ఏర్పాటు చేయడం జరిగిందని.తన సొంత నిధులు ఒక లక్ష పదిహేను వేల రూపాయలతో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నవీన్ రెడ్డి,శేఖర్,గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



టేక్మాల్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ మమత నవీన్ ఆధ్వర్యంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మహిళా సమాఖ్య బిల్డింగుకు 10 లక్షలు మంజూరు అయినాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు,ఏఎంసీ డైరెక్టర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబడ్డీలో గాయత్రి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 02 : చేర్యాల మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ గర్ల్స్ కబడ్డీ పోటీలలో 6 టీం లతో పోటీపడిన గాయత్రి పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. వారికి సీఎం కప్ బహుమతి మండల విద్యాశాఖ అధికారులు బైర నరేందర్ చేతుల మీదుగా అందజేశారు.



# జడ్చర్లలో నేడు భారీ రక్తదాన శిబిరం

**మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా 22వ రక్తదాన శిబిరం**

జడ్చర్ల, ఫిబ్రవరి 2 (జనంసాక్షి): బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు మంగళవారం పట్టణంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఒకరి దానం మరొకరికి ప్రాణం అనే నినాదంతో, సేవే లక్ష్యంగా ప్రతి ఏటా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పుట్టిన రోజున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఒక ఆనవాయితీగా వస్తోందని, 21 ఏళ్ల స్ఫూర్తితో మరోమారు ప్రాణదాతలుగా నిలుద్దాం మని, ఈ క్రమంలోనే ఈ ఏడాది 22వ సారి ఈ మహత్తర సేవా కార్యక్రమాన్ని జడ్చర్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రేమ్ రంగా గార్డెన్స్‌లో మంగళవారం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం కానున్న రక్తదాన శిబిరంలో పాల్గొనేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది అదే ఉత్సాహంతో రికార్డు స్థాయిలో రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదినోత్సవాన్నికి ఒక సార్థకత చేకూర్చాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచారు. మానవత్వంతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ శిబిరానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



# మున్సిపల్ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

వనపర్తి బ్యూరో పిబ్రవరి 2 జనం సాక్షి

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియో ల మున్సిపాలిటీ ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సి పాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు.సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు సంబం ధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండిశ్రీ 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఆర్డీఒ పి.డి. ఉమాదేవి, సి.పి.ఒ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.



# ఘనంగా చౌడేశ్వరి మాత ఉత్సవాలు



పెంట్లవెల్లి, ఫిబ్రవరి 2(జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.సోమవారం జ్యోతుల ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది .భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని చేరుకొని అమ్మవారికి జ్యోతులను వెలిగించి, సింధూరం తిలకించడంతో భక్తి పరవశంతో పెంట్లవెల్లి మండల కేంద్రం కిటకిటలాడింది. తెల్లవారు జామునే అమ్మవారి జ్యోతిర్లింగాలను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏడాది



వైభవంగా నిర్వహించుకోవడం ఆనవైతిగా వస్తుంది. ఈ కార్యక్రమంలో బాల నారాయణ శివకుమార్ కొంటె ముక్కుల గోపికృష్ణ జల్లు శ్రీకాంత్ జల్లు అశోక్ జల్లు నరేష్ నాగరాజు మురళి జల్లు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన గూడెం మధుసూదన్ రెడ్డి

**- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయాలి..**

**- క్షేత్రస్థాయిలో పనిచేయండి..**

పటాన్చెరు ఫిబ్రవరి2(జనం సాక్షి) పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలంగాణ మాజి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం సాయంత్రం సిట్ విచారణ అనంతరం హైదరాబాదులోని నంది నగర్ లో కెసిఆర్ నివాసంలో కలిశారు. మున్సిపల్ ఎన్నికలలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జండా ఎగరవేసి క్లీన్ స్వీప్ సాధించాలని కేసీఆర్ సూచించారని గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. గత దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజ కవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు



వివరించి క్షేత్రస్థాయిలో పని చేసి బిఆర్ఎస్ అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకొని వస్తామని గూడెం మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

## - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య - ప్రజావాణి కి 16 అర్జీలు



సంగారెడ్డి, టౌన్ ఫిబ్రవరి 02 (జనం సాక్షి) ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు లతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, ఎక్సైజ్, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశు సంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 16 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ప్రజలు పాల్గొన్నారు.




## జంతు సంక్షేమం పక్షోత్సవాలు

చిలప్ చేడ్,02ఫిబ్రవరి జనంసాక్షి : మండల పరిధిలోని చిట్కూల్ గ్రామంలో సోమవారం నాడు జంతు సంక్షేమం పక్షోత్సవాలు జంతువుల ప్రకృతి సంపద కార్యక్రమని జిల్లా పశువైద్యాధికారి ఎస్ వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతు సంక్షేమం వాటి పట్ల మన బాధ్యత అనే అంశంపై మాట్లాడారు. జంతువులు ప్రకృతి సంపద ప్రకృతిలో మనిషితో పాటు జంతువులు కూడా సమానమైన భాగస్వాములు. మన పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో జంతువులు కీలక పాత్ర పోషిస్తాయి. కుక్కలు మనకు నమ్మకమైన స్నేహితులుగా ఉంటే, ఆవులు, ఎద్దులు వ్యవసాయంలో మనకు ఎంతో సాయపడతాయి. అడవి జంతువులు పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. అనంతరం చిట్కుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జంతువుల సంరక్షణ జంతువులు వాటి ప్రకృతి సంపద అలాగే మనిషితో పాటు జంతువులు కూడా సమానమైన భాగస్వాములు అని పశువుల సంక్షేమం పట్ల మన బాధ్యత అనే అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములు జిల్లా పశు వైద్యాధికారి వెంకటయ్య మండల పశువైద్యాధికారి వినోద్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పాఠశాల సిబ్బంది పశు వైద్య సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం

### - సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ ఫిబ్రవరి 02 (జనంసాక్షి): మండల గిరిజన సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రత్లావత్ అజిత్ నాయక్‌ను సోమవారం వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అజిత్ నాయక్ జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అనుభవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, బలగట్టు తండా సర్పంచ్ కేస్య నాయక్, ఉప సర్పంచ్ జీవుల నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొయ్యల పుల్లయ్య, చిమ్ముల తిరుపతిరెడ్డి, ఎండి రషీద్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, ఈదులపల్లి శ్రీనివాసులు ,రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దేవాలయ పరిసరాల శుభ్రత




దేవాలయ పరిసరాలలో శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్

రేవల్లి, ఫిబ్రవరి 02 (జనంసాక్షి)
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో ఎడ్యుకేషన్) వనపర్తి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ꠸ 4 శీతాకాల శిబిరం నాలుగవ రోజులో భాగంగా ఏదుల గ్రామంలోని ఈ నెల మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని దేవాలయ పరిసరాలలో దేవాలయ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా దేవాలయానికి విచ్చేస్తున్న వేలాది భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు సర్పంచ్ పరుశురాం యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని దేవాలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, చెదరాలను తొలగించారు. తదనంతరం ఏదుల దేవాలయ చైర్మన్ మొగిలి మషన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో తన అనుభవాలను పంచుకున్నారు. అందులో భాగంగా పుట్టిన ప్రతి మనిషి తన సమాజానికి తప్పకుండా సాంఘిక సేవ చేయాలని, ప్రతి నిత్యం దేవాలయ పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, భక్తులకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పండగల సమయంలో మరింత బాధ్యతతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరగడం చాలా శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రాఘవేంద్ర, ధాంసింగ్, లెక్చరర్స్ డా.మల్లికార్జున్, వెంకటస్వామి, ఏజూ మల్లయ్య, గ్రామపంచాయతీ కారోబార్ రంగస్వామి పాల్గొన్నారు.







## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 02 : ఫోన్ టాపింగ్ పేరుతో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ ఆకునూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడి బజార్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి శనిగరం లక్ష్మణ్, వార్డు సభ్యులు మంతపురి భాగ్యలక్ష్మి సత్యనారాయణ, రాంపూర్ టిఆర్ఎస్ అధ్యక్షులు శవల్ల కిష్టయ్య, మాజీ సర్పంచ్ తివారి దినేష్, నాయకులు కల్వాల రాజిరెడ్డి,కాంతుల రాజు, కన్నెబోయిన శ్రీనివాస్, తోళ్ల సత్యం, సోషల్ మీడియా అధ్యక్షుడు ముచ్చాల వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానంపై శిక్షణ

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2(జనం సాక్షి):
నారాయణపేట కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానాలపై ఏపిఈడిఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఏపీఈడీఏ అసిస్టెంట్ మేనేజర్ సుకేష్ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి విధానం, లైసెన్సింగ్, ఐఈసి సర్టిఫికెట్ పొందే విధానం, ఆర్‌సిఎంసీ నమోదు ప్రక్రియ వంటి అంశాలను విపులంగా వివరించారు. అదనంగా బయ్యర్ సెల్లార్ మీటింగ్, ఫారిన్ ట్రేడ్ ఫేర్ నిర్వహి స్తామని, వీటిలో పాల్గొనే వారికి ప్రయాణ ఖర్చులపై 50 శాతం రాయితీ అందిస్తామని తెలిపారు. అలాగే, ఎగుమతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి సాధారణంగా 40శాతం ప్రభుత్వ సంస్థలకు 90శాతం వరకు రాయితీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ కూడా ఏపీఈడీఏ ద్వారా అందిస్తామని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ యువకులు, ఎఫ్‌పీవో సంఘాలు, రైతులు ఈ అవ కాశాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు చేపట్టి మన రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా పాల్గొని ఉద్యా నవన పంటల ఎగుమతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బియ్యం, మామి డి వంటి పంటలకు అమెరికా యూరోపియన్ యూనియన్, ఆసియన్ దేశాల్లో అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నారా యణపేట జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యా నవన శాఖ అధికారులు, రైతు సోదరులు, ఎఫ్ పీ వో ల ప్రతినిధులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎగుమతి అవకాశాలపై విలువైన సమాచారాన్ని పొందారు.





## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

**నారాయణపేట ఫిబ్రవరి 2(జనం సాక్షి):** నారాయణపేట మండలం బోయినపల్లి గ్రామంలో సోమవారం అంగన్వాడీ నూతన భవన నిర్మాణం కోసంమార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి భూమి పూజ చేశారు. ఈ భవనాన్ని 12లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు శివారెడ్డి చెప్పారు. అదేవి ధంగా ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలను లబ్ధిదా రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, మార్కెట్ డైరెక్టర్‌లు శరణప్ప, వెంకటయ్య, రామచందర్, రాములు, మల్లేశ్,గ్రామ ప్రజలు,ఎంపీడీఓ, ఏఈ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## భర్త చేతుల మీద బీఫామ్ అందుకున్న భార్య



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 2 జనం సాక్షి**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల బరిలో దిగుతున్నా అభ్యర్థులకు బీ-ఫారమ్‌లను బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారా యణ తన సతీమణి, బీజేపీ అభ్యర్థి నిర్మలకి, బీ-ఫారమ్‌ను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతుందని,వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వార్డు లకు పోటీ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## బెల్లం కేసులో దోనూర్ యువకుడికి బాండ్ ఓవర్

**మిడ్జిల్. ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**

మండలంలోని దోనూర్ గ్రామానికి చెందిన రాఘవేందర్ బెల్లం విక్ర యిస్తూ ఇటీవల ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డాడు. సోమవారం తహసీల్దార్ స్వప్న ఎదుట. ఎక్సైజ్ ఎస్ఐ నాగరాజు. ఆదేశాల మేరకు. సిబ్బంది సిద్ధార్థ. రాఘవేందర్‌ను హాజరు పరసగా బెల్లం అక్రమ రవాణా కేసులో ఇటీవల పట్టుబడిన దోనూర్ గ్రామానికి చెందిన రాఘవేంద్రను స్థానిక తహసీల్దార్ స్వప్న ఎదుట హాజరుపరచగా, రాఘవేందర్ కు లక్ష రూపాయల పూచీకత్తుతో విడుదల చేయడం జరిగింది. ఇకపై భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయి. తహశీల్దార్ స్వప్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు ఘన నివాళులు

**- పాల్గొన్న వనపర్తి ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి**

**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి2 జనంసాక్షి**

నిజామాబాద్ జిల్లాలో ఎండు గంజాయి తరలిస్తున్న ముఠాను కట్టడి చేసేందుకు ఎక్సైజ్ సీఐ తో పాటు వెళ్లిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ను గుండాలు దాడి చేసిన విషయం తెలిసిందే. దాడిలో తీవ్రంగా గాయపడి 9రోజుల పాటు మృత్యువుతో పోరాడిన సౌమ్య మృతి చెందడం పట్ల వనపర్తి ఎక్సైజ్ సిఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎక్సైజ్ ఎస్ఐ సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2(జనం సాక్షి):**



జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహిం చాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశించారు. సోమవారం నారాయ ణపేట జిల్లా పోలీస్ అధి కారులతో జిల్లా పోలీస్ కార్యా లయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియం త్రణ అంశాల పై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా పారద ర్శకంగా, శాంతియుత వాతా వరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసులో క్యాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేటట్లు చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం అదెలా చూడాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహిం చేది లేదని, నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే సహించే ది లేదని హెచ్చరించారు. జనసామర్థ్యం గల ప్రదేశా లలో విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహిం చాలని తెలిపారు. జిల్లా లో అక్రమ గంజాయి రవాణా, మట్కా , జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ ప్రదే శాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. దొంగతనాల కేసు ల్లో ఆధునిక సాంకేతి కతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరి ష్కరించి దొంగిలించిన సొత్తు ను బాధితులకు అందించాలన్నారు. మున్సిపల్ ఎన్నిక లలో తీసుకోవలసిన భద్రతా చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, సున్నితమైన గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యేక బందో బస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్‌ను వెంటనే అమలు చేయాలని, రౌడీ షీటర్స్, పాత నేరస్తులు, అసాంఘిక శక్తులపై నిరంతర నిఘా కొనసాగిం చాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల సమయంలో గొడవలు, ఘర్షణలకు ఆస్కారం లేకుండా ముందస్తుగా బైండోవర్ కేసులు నమోదు చేసి, వెపన్స్ డిపాజిట్ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, మహిళలు, వృద్ధులు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉంటూ నిరంతరం తనిఖీలు నిర్వ హించి నగదు, మద్యం, ఇతర ప్రలోభకర వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని తెలిపారు.ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాల ని, కోడ్ ఉల్లంఘనలకు పాల్ప డిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని పోలీస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. జిల్లా మున్ని పాలిటీల పరిధిలో, మరికల్ కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ముందస్తు గత మూడు సంవత్సరాల నుండి ఎక్కువగా జరిగిన రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాస్ ను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాల నివా రణకు తీసుకోవలసిన చర్యల ను రోడ్డు భద్రతా మీటింగులో చర్చించి సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ప్రమా దాల నివారకు సూచికలను ఏర్పాటు చేయాలని అధికా రులకు తెలిపారు. ఈ సమా వేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివ శంకర్, రామ్ లాల్, సైదులు, భగవత్ రెడ్డి ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, సునీత, రాజు, రాముడు, బాలరాజు, రాజశేఖర్, రాములు, భాగ్యలక్ష్మి రెడ్డి,నవీద్, అశోక్ బాబు, పురుషోత్తం, గాయత్రి, మహేశ్వరి పాల్గొన్నారు.

# రైతులకు యూరియా బుకింగ్ యాప్

**మల్దకల్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**

రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని,రైతులకు యూరియా సరఫరా లోపారదర్శకత తీసుకవరడానికి యూరియా బుకింగ్ యాప్‌ను సోమ వారం నుంచి ఉపయోగించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ కె.రాజశేఖర్ తెలి పారు. ఇందుకు గాను రైతులు ఫర్టిలైజర్ అప్పిలికేషన్ యాప్ డౌన్లోడ్ చేసుకొని బుక్ చేసుకోవాలని దీనివల్ల యూరియా సరఫరా సక్రమంగా జరిగి, రైతులకి సమయానికి ఎరువులు అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు డీలర్స్,పీఏసిఎస్ వద్ద వేచి చూడాల్సిన అవసరం లేదు. రైతులు ప్రభుత్వం సూచనలు పాటించాలని యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవాలి సలహాల కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని తెలిపారు.



# 9వ వార్డులో పైడి శ్రీధర్ గుప్తా ప్రచారం

జనం సాక్షి ఫిబ్రవరి 2 నర్సాపూర్

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థి పైడి శ్రీధర్ గుప్తా గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ఓటర్లు స్వచ్ఛందంగా వచ్చి పైడి శ్రీధర్ గుప్తాను మద్దతు తెలిపారు. పైడి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ... ఒక్కసారి అవకాశం ఇస్తే నర్సాపూర్ పట్టణం లోనే తొమ్మిదో వార్డు ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమానికి నోచుకోని తొమ్మిదో వార్డు నన్ను గెలిపిస్తే సిసి రోడ్డుతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,కాంగ్రెస్ పార్టీ పథకాలు అన్ని అందరికీ అమలు అయ్యేటటు చూస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాసేవే మా లక్ష్యం

## ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ

**ప్రజావాణిలో పోలీసుల స్పందనకు న్యాయం**
**ఫిర్యాదుదారుల్లో విశ్వాసం -సంతృప్తి**
**ప్రజావాణిలో సోమవారం 10 ఫిర్యాదుల స్వీకరణ**



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి2 జనంసాక్షి**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, వన పర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 10 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి వినిపించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ, పరిష్కారం చూపడమే పోలీసుశాఖ యొక్క ప్రధాన బాధ్యత. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా ముందుకు తీసుకు రావాలని, ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత అధికారుల ద్వారా చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరి ంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బాధితులకు న్యాయం జరిగే విధంగా పోలీసుశాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ప్రజలు పోలీసుశాఖపై నమ్మకం ఉంచి, సమస్యల పరిష్కారానికి ప్రజా వాణిని సద్వినియోగం చేసుకోవాలి. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే మా లక్ష్యమని ఎస్పీ అన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**మల్దకల్ ఫిబ్రవరి 2(జనంసాక్షి)**
మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగా మారి తరగతులలో ఐఎఫ్పిలను, టిఎల్ఎంలను ఉపయోగిస్తూ చక్కగా బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా కె కేశవర్ధన్, విద్యాశాఖ అధికారిగా వెంకట్రా ములు, ఎంఈఓగా భాగ్యరాజు, కలెక్టర్‌గా కె కృష్ణవేణి, ఎమ్మెల్యేగా ఉదయ్ కుమార్, సర్పంచ్‌గా శివకుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా శ్రావణి 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అమ్మనాన్నల రెక్కల కష్టం

**- కొడుకుకు డాక్టరేట్ పట్టం - ముడుమాల్ వాసి జక్లేర్ లింగప్ప ఘనత**





**మక్తల్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి)**
కృష్ణ మండల పరిధిలోని ముడుమాల్ గ్రామానికి చెందిన జక్లేర్ లింగప్ప విద్యుత్ రంగంలో విశేష పరిశోధనలు చేసి, ఉస్మానియా విశ్వ విద్యాల యం నుండి ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ (పిహెచ్‌డి) పట్టాను సాధించారు. సామాన్య కుటుంబ నేపథ్యం కలిగిన లింగప్ప ఈ స్థాయికి చేరుకోవడం వెనుక ఆయన తల్లిదండ్రుల గొప్ప త్యాగం దాగి ఉంది. తన కొడుకు ఉన్నత చదువులు చదవాలన్న సంకల్పంతో లింగప్ప తల్లిదండ్రులు నర్సమ్మ, జక్లేర్ సంజీవప్పలు వ్యవసాయ కూలీలుగా పని చేస్తూ, రెక్కలు ముక్కలు చేసుకుని ఆయనను చదివించారు. తల్లిదండ్రుల కష్టాన్ని వృథా చేయకుండా, పట్టుదలతో శ్రమించిన



లింగప్ప విద్యుత్ రంగంలో పరిశో ధన పూర్తి చేసి నేడు 'డాక్టర్' పట్టాను కైవసం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా డా. జక్లేర్ లింగప్ప మాట్లాడుతూ "వ్యవసాయ కూలీలుగా పని చేస్తూ నన్ను ఇంతటి వాడిని చేసిన నా తల్లిదండ్రుల ఆశీర్వాదాలు, వారు చేసిన త్యాగాలు మరువలేనివి. నా పరిశోధనలో నిరంతరం మార్గ నిర్దేశనం చేసిన డా. పి. మల్లికార్జున శర్మకి, సీనియర్ ప్రొఫెసర్ జి. ఏసు రత్నంకి కృతజ్ఞతలు" అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి దశలో తనను ప్రోత్సహించిన స్నేహితులకు, అధ్యాపకులకు, శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## 12వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస ఇంటింటి ప్రచారం



సదాశివపేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి)
పట్టణాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిల మల్లన్న అన్నారు. సోమవారం సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చీల మానస తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి చీల మానస మాట్లాడుతూ ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరి స్తానన్నారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని,స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ సమన్వయకర్త సపాన్ దేవ్,వార్డ్ ఇంచార్జి రాములు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీకి గుడ్ బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కురారం బాలనర్సయ్య



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 02 : మండలశీలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మాజీ ఎస్సీ మోర్చా గౌరవ అధ్యక్షుడు, భవన నిర్మాణ కార్మిక మండల అధ్యక్షుడు కుర్రారం బాల నర్సయ్య జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు బాల నరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు మంజె మల్లేశం, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, ఉడుముల భాస్కర్ రెడ్డి, పుర్మ ఆగంరెడ్డి, జడ్పిటిసి దాసరి కళావతి, మల్యాల వేణు, పోతిరెడ్డిపల్లి ఎంపీటీసీ కోట వెంకటస్వామి, తాడికొండ సదానందం, ఉపేందర్, పోతు రాజు నాయకులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మందిరానికి స్థలం కేటాయించాలి

**– తహసీల్దార్‌కు వినతి**

వెల్దండ పిబ్రవరి 02 (జనంసాక్షి) : వెల్దండ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిర నిర్మాణానికి స్థలం కేటాయించాలని తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు గిరిజన సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు మండల గిరిజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన అజిత్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని 56 గిరిజన తండాల్లో సుమారుగా 9 నుండి 11 వేల జనాభా ఉందని ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు శంకర్ నాయక్, సర్పంచ్ రమేష్ నాయక్, కేశ్య నాయక్,ఉప సర్పంచ్ జీవుల నాయక్,రవీందర్ నాయక్, నాగులు నాయక్, నారాయణ నాయక్, గోపాల్ నాయక్, అంజి నాయక్, నర్సింగ్ నాయక్,రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 6, 7వ వార్డుల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**పాల్గొన్న మెదక్ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి**



నర్సాపూర్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి)
నర్సాపూర్ పట్టణంలోని 6, 7 వార్డులలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ వార్డు మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థి ఇలియాస్ ఖాన్ తన సొంత నిదులతో 6 వార్డ్ లోని ప్రతి ఆడబిడ్డ పెళ్లికి పుట్టింటి కానుకగా 20000 వార్డులో ఆడపిల్ల పుడితే 2500 తోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు అన్నారు నర్సాపూర్ పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు. ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అజ్మత్, ఖలేక్, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం,మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్, ఎర్రగుంట తండా సురేష్ నాయక్ శ్రీనివాస్ గుప్తా సురేష్ నాయక్ పాల్గొన్నారు.



## కుర్తివాడలో .. చెక్కుల పంపిణీ

పాపన్నపేట, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద,మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందని కుర్తివాడ సర్పంచ్ చెట్టుకింది శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయ ంలో గ్రామానికి చెందిన కొనింటి మంజుల రూ. 20.500, భీమన్నోల్ల సంతోషి రూ. 17.000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుం దన్నారు. మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్,నాయకులు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాధిక ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్



చిన్న శంకరం పేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : మండలంలో కేంద్రానికి సంబంధించిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మెంటన్, క్రీడాకారులకు జెర్సీలను డాక్టర్ శ్రీధర్ ఇప్పించడం జరిగింది. భవిష్యత్తులో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఎదగాలని క్రీడాకారులకు అన్ని విధాలుగా భవిష్యత్తులో ప్రోత్సహిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## క్రమ శిక్షణతో చదివి ఉత్తీర్ణత సాధించాలి



**– మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి**

పాపన్నపేట, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) : పదవ తరగతి విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కుర్తివాడ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని అట్టహ సంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంఈఓ మాట్లాడారు. విద్యార్థులు పది లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ పాఠశాలలో సందడి నెలకొంది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు,ఉపాధ్యాయులు.. దుర్గాప్రసాద్,లోక్యా నాయక్,శివకుమార్, బాలరాజ్, ప్రవీణ్ కుమార్,స్వప్న,గ్రామ సర్పంచ్ చెట్టుకింది శ్రీధర్ ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో నాయకులు

చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి) : చిన్న శంకరంపేట్ మండల్ నుండి జిల్లా ఎస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి రామచంద్రం శంకరంపేట్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాడి గళ్ళ మల్లేశం కర్ని సాయిలు పోతరాజు జనార్ధన్ పద్మారావు మెదక్ మున్సిపల్ కౌన్సలర్ 27వ వార్డు అయితారం లలితకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.



# తూప్రాన్‌లో దూసుకుపోతున్న కమలం

తూప్రాన్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి):
ప్రచారంలో భారీగా మైనార్టీ మహిళలు...
తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారీ బ్యాండు డప్పు చప్పులతో ఆరు, 16 13, 3, 4, 5, 12 వార్డులలో ఇంటింటికి మోడీ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. కేంద్రం నిధులతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగులపల్లి మధుసూదన్ రెడ్డి, తాటి విట్టల్, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, సాయిబాబా గౌడ్ గడ్డం



రవీందర్, నరసింహారెడ్డి 13వ వార్డు అభ్యర్థి దేవత సాయికిరణ్, మూడో వార్డు అభ్యర్థి పోతరాజు నాగరాజు, ఐదవ వార్డు అభ్యర్థి రాకేష్, ఆరవ వర్డ్ అభ్యర్థి జానకిరామ్ గౌడ్, 16 వార్డు అభ్యర్థి నవ్య శ్రీ, నాయకులు దేవత వాసుదేవ్, నరహరి చారి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన సర్పంచ్



సంగారెడ్డి, పిబ్రవరి 02 (జనం సాక్షి) : మునిపల్లి మండలంలోని తక్కడపల్లి గ్రామ సర్పంచ్ ఆనంద్, ఉప సర్పంచ్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు రఫీ, శివానందం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తక్కడపల్లి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, బీరప్పల వరకు రోడ్డు, గ్రామంలోని పాఠశాల ప్రహరీ గొడ, నూతన పంచాయతీ భవనం తదితర సమస్యలను మంత్రికి వివరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ సానుకులంగా స్పందించి సమస్యలు పరిష్కరించేలా చూస్తానని తెలిపినట్లు నాయకులు పేర్కొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**4వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వంగ జయ**



చేర్యాల ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వంగ జయ కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగో వార్డులో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేర్యాల పట్టణం అభివృద్ధి చేసింది శూన్యమని, మున్సిపల్ కార్యాలయాన్ని, చికెన్, మటన్ షాపులు, కూరగాయల మార్కెట్ షాపులను తొలగించి చిరు వ్యాపారుల ఉపాధిని దెబ్బతీశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తమను ఆశీర్వదిస్తే వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించి ఆడబిడ్డగా అందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## శ్రీశైలం క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరిన శివ స్వాములు



రాయికోడు, ఫిబ్రవరి2, (జనం సాక్షి) మండల పరిధిలోని నాగ్వార్ గ్రామానికి చెందిన సుమారు 20 మంది శివ స్వాములు గ్రామ సన్నిధానం నుండి సోమవారం పాదయాత్రగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం జ్యోతిర్లింగ దర్శనానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన శ్రీశైల క్షేత్రానికి చేరుకుననున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు శివ స్వాములు తదితరులు ఉన్నారు.

## మొబైల్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి సతీష్**

కోహెడ ఫిబ్రవరి 02 (జనం సాక్షి): రైతులు యూరియా ఎరువులను సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "యూరియా బుకింగ్ – మొబైల్ యాప్"ను సోమవారం నుండి మండలంలో అమలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. యూరియా అక్రమాల నివారణకు సాంకేతికతను వినియోగిస్తున్నా మని, రైతుల ఖాతా ఆధారంగానే యూరియా బుకింగ్ విధానం అమలు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు కాకుండా ఇతరులు యూరియా కొనుగోలు చేయకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇకపై యూరియా బుకింగ్ మొత్తం మొబైల్ యాప్ ద్వారానే జరుగుతుందని, రైతులు యాప్‌లో పంట వివరాలు నమోదు చేసి అవసరమైన యూరియా పరిమాణాన్ని బుక్ చేసుకోవచ్చన్నారు. పాస్‌బుక్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేసిన తరువాత ఓటీపీ ద్వారా ధృవీకరణ జరుగుతుందని చెప్పారు. రైతు భూమి విస్తీర్ణం, పంట వివరాల ఆధారంగా అవసరమైన యూరియా పరిమాణం యాప్‌లో కనిపిస్తుందని వివరించారు. భూమి విస్తీర్ణాన్ని బట్టి యూరియా విడత లుగా అందజేస్తామని తెలిపారు. 5 ఎకరాల లోపు రైతులకు రెండు విడుతలలో, 5 నుంచి 20 ఎకరాల రైతులకు మూడు విడుతలలో, 20 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు నాలుగు విడుతలలో యూరియా సరఫరా చేస్తామని ఏ ఓ వెల్లడించారు. రైతులు డీలర్ వద్దకు వెళ్లే ముందు తప్పనిసరిగా బుకింగ్ నంబర్ తీసుకొని వెళ్లాలని, డీలర్లు బుకింగ్ నంబర్, ఆధార్ నంబర్ పరిశీలించిన తరువాతే యూరియా ఇవ్వాలని సూచించారు. బుకింగ్ చేసిన 24 గంటలలోపు యూరియా కొనుగోలు చేయాలని తెలిపారు. యాప్ ద్వారా జిల్లా వ్యాప్తంగా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులకు నేరుగా సమాచారం లభిస్తుందని తెలిపారు. రైతులు తమ అవసరానికి అనుగుణంగా యూరియా బుక్ చేసుకోవాలని తెలిపారు. కొహెడ మండలంలో నేటి 3 గంటల వరకు 417 మంది రైతులు 1409 బస్తాల యూరియాను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని ఏ. ఓ తెలిపారు.

# పిఆర్‌టియు ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ



నారాయణపేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి): సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష రద్దుకై పిఆర్‌టియు సంఘ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఢిల్లీలోని జంతర్-మంతర్ వద్ద తలపెట్టిన ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమ పోస్టర్‌ను, సోమవా రం జిల్లా విద్యా శాఖ కార్యాలయం దగ్గర జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, ఈఎస్ఓ శ్రీనివాస్ ఆవిష్కరించారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది సూపరింటెండెంట్ నర్సింహా రెడ్డి, ఉదయభాను జిల్లా శాఖ ప్రతినిధులతో పాటు,నారాయణ పేట మండలం అధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్దన్, దామర్ గిద్ద మండలం అధ్యక్షులు సత్య నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉట్కూర్ మండలం అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి నర్సింహా రెడ్డి, ధన్వాడ మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావ్, జిల్లా మండల బాధ్యులు నారాయణ రెడ్డి, విజయ్ కుమార్, సత్య నారాయణ, అరవింద్ కుమార్, నర్సిములు, అఖిల్, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధికి దరఖాస్తులు

**– జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని సుశిత**

గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 2 (జనం సాక్షి) అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి సుశిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తులను మార్చ్,31 వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థిని,విద్యార్థులు http://www.epass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా,సంబంధిత ధృవపత్రాలతో కలిసి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు అందరూ వినియోగించుకోవలసిందిగా తెలిపారు.

## ఆపదలో అపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

కోహెడ ఫిబ్రవరి 02 (జనం సాక్షి): మండలంలోని తంగళ్లపల్లి గ్రామములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి ద్వారా హుస్నాబాద్ ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చెక్కులను పంపిణీ చేశారు. సీఎం సహాయ నిధి లబ్ధి దారులు శ్రీరాముల రాజయ్యకు రూ. 1,54,000/-,రంగు మనోజ్ కుమార్ కు 22,500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిని సంపత్, ఉప సర్పంచ్ పరివేద లక్ష్మణ్ , నాయకులు కొమురవెల్లి మల్లన్న దేవస్థానం డైరెక్టర్ చిగిరి కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు పాము శ్రీకాంత్, ఇటిక్యాల రాజు, వేముల వెంకన్న, యాటెల్లి రాజు, పిల్లి సత్యనారాయణ, బుర్ర రవి,మహమ్మద్ అబ్దుల్ రఫీ పాల్గొన్నారు.




# ప్రభుత్వ అధికారులు నైపుణ్యాలను పెంచుకోవాలి

పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ విధానాల అమలుపై ప్రాయోగిక అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. శిక్షణను అధికారులు సద్వినియోగం చేసుకొని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలు, వన్యప్రాణులు, వివిధ రకాల పక్షులు, జంతువులతో పాటు అక్కడ నివసిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, నైపుణ్యాలు, సామాజిక--ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయాలని శిక్షణ పొందుతున్న అధికారులకు కలెక్టర్ సూచించారు. స్టడీ టూర్‌లో భాగంగా తొలి రోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలోని సలేశ్వరం, అక్కమహాదేవి ఆలయాలను సందర్శించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నల్లమల అందాలను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ప్రకృతి అనుభూతిని పొందాలని, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన అమ్రాబాద్ నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని దట్టమైన అడవులను సందర్శించి అధ్యయనం చేయాలని కలెక్టర్ కోరారు. నల్లమల అటవీ ప్రాంతం జలపాతాలు, గుహలు, దట్టమైన వృక్షజాలం, సమృద్ధమైన జంతుజాలంతో ప్రకృతి అందాలకు నిలయంగా ఉందని తెలిపారు.చరిత్రను ప్రతిబింబించే శాసనాలు, ప్రకృతి సౌందర్యాన్ని పరిచయం చేసే వాగులు--వంకలు, కృష్ణా తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు, దట్టమైన అడవుల్లో వన్యప్రాణుల సందళ్లు కలసి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని, ఈ అధ్యయన పర్యటన ద్వారా అనేక అనుభూతులను అందిపుచ్చుకొని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డా. డి. తిరువెంగళ చారి, కోర్స్ కోఆర్డినేటర్,కంబైన్డ్ ఫౌండేషన్ కోర్స్ , గ్రూప్ -1 సర్వీస్ అధికారులు 2026 (బ్యాచ్-1) పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపుపై అధికారుల స్పందన



ఖిల్లా ఘనపురం, 02, ఫిబ్రవరి (జనం సాక్షి): మండల కేంద్రంలోని ఘనపురం చెరువు నుంచి అక్రమంగా ఆదివారం తరలించిన మట్టి పై మండల తహసీల్దార్ సుగుణ, మైనింగ్ అధికారులు స్పందించారు. ఎలాంటి అనుమతులు లేకుండ దాదాపు వంద ట్రాక్టర్ ల మట్టిని అక్రమంగా తరలింపు విషయాన్ని జనం సాక్షి వెలుగులోకి తెగ స్పందించిన అధికారులు సోమవారం తహసీల్దార్ బి. సుగుణ, మైనింగ్ ఆర్.ఐ. సురేఖ లు ఒ ఇటుకబట్టి స్థలం లో నిల్వ చేసిన మట్టిని గుర్తించారు. మట్టిని పరిశీలిస్తున్న అదే సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇటుకల ట్రాక్టర్ ను అడ్డగించి 20,000 వేల రూపాయల జరిమానా విధించినట్లు అధికాలు వెల్లడించారు, మట్టి పరిశీలన చేసేందుకు చీకటి కావడంతో అక్రమంగా నిల్వ చేసిన మట్టిని కొలతాలు చేసేందుకు విలకదాని మంగళవారం మరోసారి పరిశీలించి పంచనామా నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహసీల్దార్ బి. సుగుణ, మైనింగ్ ఆర్. ఐ. సురేఖ, రెవిన్యూ ఆర్. ఐ. తిరుపతయ్య లు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభను చాటిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విద్యార్థులు

తూప్రాన్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి): కె ఏ టిలెవల్--2 ఫలితాల్లో మెదక్ జిల్లా తూప్రాన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి జోన్ ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. తూప్రాన్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థలలో నిర్వహించిన కే ఏటి లెవల్--2 ఫలితాలు అత్యంత ఘనంగా వెలువడ్డాయి. ఈ పరీక్షలో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి, అద్భుతమైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేఏటి ఉరగనేషన్ రూ.20,000/- నగదు బహుమతి అందజేశారు. ఇది విద్యార్థుల కృషికి, పట్టుదలకు ఇచ్చిన గొప్ప గుర్తింపుగా నిలిచింది. ప్రతిభను కనబరిచిన 136 విద్యార్థులకు మెడల్స్‌డ మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంపల్లి జోన్ ఏ జి యం జి.వి .రమణ రావు, జోనల్ ప్రిన్సిపాల్ రామకృష్ణ జోనల్ కోఆర్డినేటర్ రవి ,అసోసియేట్ కోఆర్డినేటర్ సోమేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, "కేఏటి పరీక్షలు విద్యార్థుల అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ అశోక్ రెడ్డి ,ఐ కాన్ ఇన్చార్జ్ రాజేష్ రెడ్డి , సి బ్యాచ్ ఇన్చార్జ్ రమేష్ గౌడ్ ,ఒలంపియాడ్ ఇన్చార్జ్ నందిని ,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని,విద్యార్థులను అభినందించారు.

## కోహెడ ఎస్సై అభిలాష్‌కు ఘన సన్మానం



కోహెడ ఫిబ్రవరి 02:( జనం సాక్షి): కోహెడ ఎస్సై పుల్ల అభిలాష్ ను పరివేద సర్పంచ్ మీస కొమురయ్య, ఉప సర్పంచ్ పొన్నం బాలయ్య లు కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల గ్రామం లో జరిగిన శ్రీ సమ్మక్క-సారాలమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసి జాతర సజావుగా జరిగిన సందర్భంగా అందుకు పూర్తిగా సహకరించినందుకు ఎస్సై అభిలాష్ ను సర్పంచ్, జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరివేద కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు కాత వినయ్, కాత శ్రీకాంత్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్యాల సంపత్ రెడ్డి, కంకణాల రాజిరెడ్డి, అందె శ్రీనివాస్ తదితరులున్నారు.


## చెక్ పోస్టు్లు తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ టౌన్ పరిధిలో వెల్కమ్ బోర్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును, అలాగే మెదక్ టౌన్ పరిధిలోని వివిధ పోలింగ్ స్టేషన్లను మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద అమలులో ఉన్న కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లను, సిబ్బంది చేపడుతున్న వాహనాల తనిఖీలను స్వయంగా పరిశీలించి, భద్రతా చర్యలను సమీక్షించారు. అలాగే పోలింగ్ బూత్‌ల వద్ద చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు ఎస్పీ వెంట మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్ సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఎక్స్ అఫీషియోల కోసం నోటీసులు జారీ చేయాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని





మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2(జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానములో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియోల మున్సిపాలిటీ ఎంపిక కొరకు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పరోక్ష విధానం ద్వారా చేసే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చుకొని ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ లు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగు తుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులకు బి ఫారాలు అందజేసిన యాదగిరి

### - జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

తూప్రాన్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి): తెలంగాణ జాగృతి వ్యవస్థాపక చైర్మన్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ జాగృతి మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అను సంధానంతో తెలంగాణ జాగృతి తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులకు సింహం గుర్తు పారాలు అందజేసినట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది కొట్టాల యాదగిరి తెలిపారు. సమావేశంలో పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.

# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థుల 3వ జాబితా

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి):
మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 3వ జాబితాలో 4వార్డు లకు బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసినట్టు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్ తెలిపారు. సోమవారం ఆయన అభ్యర్థుల జాబితాను వెల్లడించారు.

అభ్యర్థుల వివరాలు...

1) 9 వార్డులో... ఎం.డి. జుబేర్ హైమద్
2) 12 వార్డులో... ఆనిస్ ఫాతిమా ( ఇందాడ్ అలీ)
3) 19 వార్డులో... గోలబోయిన సునీల్
4) 26 వార్డులో... మ్యాదరి దీపక్

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం దరఖాస్తు ఆహ్వానం

సంగారెడ్డి, పిబ్రవరి 02( జనం సాక్షి)
జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) చెందిన అభ్యర్థులకు 2026 సంవత్సరమునకు విదేశాలలో విద్యా అభ్యసించే వారికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు సంగారెడ్డి షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు అఖిలేష్ రెడ్డి

ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల01 నుండి మార్చ్ 31 వరకు కావున జిల్లాలోని అర్హులైన షెడ్యూల్డ్ కులములకు (ఎస్.సి) విద్యార్థిని, విద్యార్థులు ఆన్ లైన్ http://telanganaepass.cgg.gov.in శ్రీ. టి. అఖిలేష్ రెడ్డి తెలిపినారు.

# చట్టపరంగా న్యాయం అందిస్తాం

### ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి):

చట్టపరంగా న్యాయం అందిస్తామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కు నేరుగా వివరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.

# 10వ తరగతి టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులు



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి ): తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించాలని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ నిర్ణయించిందని . అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు బహుమతుల ప్రధానం గోడపత్రికలను అదనపు కలెక్టర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఏడాది (2026)లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 10వ తరగతి బోర్డు పరీక్షలు రాసే విద్యార్థుల్లో టాపర్లకు రూ.2.2 కోట్ల నగదు బహుమతులను ప్రకటించిందని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5 లక్షలు, రెండో స్థానం వచ్చిన విద్యార్థికి రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షల చొప్పున, ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.ఒక లక్ష చొప్పున, 612 మండలాల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి రూ.10 వేల నగదు అందజేయనున్నట్టు వెల్లడించింది. దీనికి సంబంధించిన గోడ పత్రికను సోమవారం మెదక్ కలెక్టరేట్ లో డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్స్ కలిసి, రత్నాకర్ శ్రీరామ్ బ్రాంచ్ మేనేజర్ మెదక్, జూనియర్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ శ్రీకాంత్ రవి కుమార్ అదనపు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సేవా దృక్పథం హర్షనీయమని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనియాడారు. లక్ష్యాలు సాధించిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అన్నారు.

# రైతు భరోసా నిధులు మంజూరు చేయాలి

**మక్తల్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం యాసంగి రైతు భరోసా నిధులు విడుదల చేసి వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభము అయి సుమారు 2 నెలలు పూర్తి కావస్తుంది అన్నారు. రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర డబ్బులు వడ్డీకి తెచ్చి వరి, మొక్కజొన్న, ఉల్లిగడ్డలు మొదలగు పంటలు సాగు చేశారు. వరి పంట కు సుమారు ఒక ఎకరాకు పెట్టుబడి 25,000 అవుతుందని తెలిపారు. ఒక వేల రైతు భరోసా డబ్బులు ఇప్పటికీ రైతుల ఖాతాలలో జమ చేసి ఉంటే కొంత ఆసరా ఉండేది అని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలలో యాసంగి రైతు భరోసా డబ్బులు జమ చేసి ఆదుకోవాలని కోరారు.

# ప్రజా పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

హెల్ప్ డెస్క్ ఫోన్ నంబర్ 81253 52721 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ హెల్ప్ డెస్క్ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రభుత్వ సెలవు రోజులతో సహా 24 గంటలు, మూడు షిఫ్టులలో సిబ్బంది విధులు నిర్వహిస్తూ నిరంతరంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి పరిశీలించి, ఎన్నికల నిబంధనలు మరియు మార్గదర్శకాల మేరకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.



# 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

### సిఐటియు జిల్లా కోశాధికారి నర్సమ్మ



మెదక్, ఫిబ్రవరి 2 (జనం సాక్షి): ఫిబ్రవరి 12న తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ అన్నారు. సోమవారం కొల్చారం మండలం లో గ్రామ పంచాయతీ కార్మికులు మండల ఎంపిడిఓ రఫీకున్నీస కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి ఈ చట్టాలు కనీస వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ, ఇతర హక్కులు సాధించుకొని కార్మికులు త హక్కులను పొందుతు సాధించుకుంటున్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యజమానులకు అనుకూలంగా చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో లేబర్ కోడులను అమల్లోకి తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల కు గత 3,4 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2 వ పి ఆర్ సి లో గ్రామ పంచాయతీ కార్మికుల కు అమలు చేయాలని,జీవో నెంబర్ 51 ను రద్దు చేయాలని,ఆన్ లైన్ లో పేర్లు నమోదు కాని గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లను ఆన్ లైన్ చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల కు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, యూనిఫామ్ సబ్బులు నూనెలు బెల్లం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు వీటితో పాటు కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న సమ్మె జరుగుతుందని అన్నారు. మండలం లో ఉన్న కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశం, లక్ష్మణ్ ,నాగరాజు, ప్రభాకర్,శేకర్ పాల్గొన్నారు.

# గౌసాబాద్‌లో మద్యపాన నిషేధం

మహిళలు డిమాండ్ చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలంటే మద్యపానంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్పందిస్తూ, మహిళల సమస్యలను అర్థం చేసుకున్నామని, మద్యపానం నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టేందుకు అధికారులతో మాట్లాడతామని తెలిపారు.

గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. సోమవారం గ్రామ సర్పంచ్ అనసూయ నందప్ప అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ నెల 5వ తేదీ నుంచి గ్రామ పరిధిలో మద్యపానం నిషేధాన్ని అమలు చేయాలని పెద్దల సమక్షంలో తీర్మానించారు. మద్యపానం కారణంగా కుటుంబ కలహాలు పెరగడం, ఆర్థిక ఇబ్బందులు తలెత్తడం, మహిళల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని సర్పంచ్ తెలిపారు.

### జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్

# కళాశాలలో ప్రకృతి విజ్ఞాన యాత్ర బృందం

**ముఖ్య అతిథిగా మీనాక్షి నటరాజన్**

మహబూబ్ నగర్ టౌన్ జనవరి 03(జనం సాక్షి ):మానవుని మనుగడ ప్రకృతి పై ఆధారం శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఉద్బోధ. స్థానిక జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రకృతి వైజ్ఞానిక బృందము విచ్చేశారు. ఈ యాత్ర జనవరి 27 వ తేదీన సోమశిలలో ప్రారంభమే ఫిబ్రవరి 28 వ తేదీ వరకు కొనసాగుతుందని కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. తెలుగు భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో "ప్రకృతిని రక్షించుకుందాము – రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ఈ యాత్ర కొనసాగిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక నిర్వాహకుడు రమేష్ మరియు ప్రముఖ గాయకులు జయరాజు తెలిపారు. స్వాతంత్ర్యం స్వావలంబనకు శాస్త్రీయ దృక్పథం మరియు ఆధునిక భారత దేశం గురించి నెహ్రూ దర్శనికత అనే అంశంపై వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ విచ్చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి మరియు ఉత్తమ పార్లమెంటేరియన్ శ్రీ స్వర్గీయ జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ విద్యార్థులు. శాస్త్రీయ



దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. మానవులు అందరూ హోమోసేపియన్స్ అనే జాతి నుండి ఆఫ్రికా నుండి ప్రపంచములోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళారని అటువంటప్పుడు కుల మతాలు జాతి బేధాలు ఉండరాదని తెలిపారు. హిమాలయ పర్వతాలు అతి తక్కువ వయస్సు కలవని, ఆరావళి పర్వతాలు అతి పురాతనమైనవని అన్నారు. పశువులు రంగులను గుర్తించలేవని మానవులు శాస్త్రీయ దృక్పథంతో రంగులు గుర్తిస్తారని తెలిపారు.కళాశాల చైర్మన్ కేస్ రవికుమార్ మాట్లాడుతూ నేటి యువత మూఢ నమ్మకాల నుండి బయట పడాలని శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. ప్రముఖ గేయ రచయిత జయరాజు రచనలు అన్ని వయసుల వారికి స్ఫూర్తి నింపుతాయని, నూతన ఉత్తేజం కలిగిస్తాయని తెలిపారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర కళలు మరియు సాంస్కృతిక చైర్మన్, గద్దర్ కూతురు వెన్నెల, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మిథున్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, జువీ నాయకులు కిల్లే గోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా చంద్రశేఖర్, పరీక్షల నిర్వహణ అధికారి శ్రీ కోటల సందీప్ కుమార్ పాల్గొన్నారు.




# మెదక్ మున్సిపల్‌లో కాంగ్రెస్ బోణి

### - 32వ వార్డు ఏకగ్రీవం



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనం సాక్షి ): మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బోణీ చేసింది. మున్సిపల్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తూ ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. మెదక్ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అలాగే సాధ్యమైనంత వరకు కౌన్సిలర్ స్థానాలను ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా ప్రణాళికలను రూపొందిస్తున్నారు. మెదక్ మున్సిపాల్టీలోని 32 వార్డును ఏకగ్రీవం చేశారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలో మొత్తం 75 వార్డులకు గాను 415 నామినేషన్లు వచ్చాయి. మెదక్ మున్సిపాలిటిలో 32 వార్డులు ఉండగా, 32వ వార్డ నుంచి గోదల మానస సాయిరాం ఏకగ్రీవమయ్యారు. 32వ వార్డులో కాంగ్రెస్ నుంచి గోదల మానస సాయిరాం నామినేషన్ వేసి బరిలో నిలువగా, బీఆర్ఎస్ నుంచి ప్రత్యర్థులు గోదల జ్యోతి బరిలో నిలిచారు. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు చొరవతో గోదల జ్యోతి తమ నామినేషన్ ను ఉపసంహరణకు అంగీకరించింది. దీంతో గోదల మానస సాయిరాం రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అంజయ్య మృతి బిఆర్ఎస్‌కి తీరని లోటు

### - రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




వెల్దండ ఫిబ్రవరి 02 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని రాగాయిపల్లి గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య తండ్రి సామ అంజయ్య మృతి చెందడం బాధాకరమని, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. అనంతరం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ, నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ (హైజాక్), సీనియర్ నాయకులు నాగులు నాయక్, చౌదర్పల్లి ఉపసర్పంచ్ దొబ్బల రాజీవ్, రాయి కంటి గిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీ స్టాల్ టిఫిన్స్ సెంటర్ ప్రారంభం

చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)

చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలోని సూరారం– చిన్న శంకరంపేట రోడ్డు నిమ్మతోట వద్ద సూరారం గ్రామానికి చెందిన,తలారి శ్రీకాంత్ దంపతులు,కిరాణా షాప్ ఏర్పాటు చేసుకోగా స్థానిక సర్పంచ్ చిలుక నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన వీరు ఉపాధి కింద టీ స్టాల్ ను టిఫిన్స్,ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. యువత ఉద్యోగాలపై కాకుండా ఉపాధి అవకాశాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు, మరియు ఉపసర్పంచ్ రావణ బోయిన మల్లేశం, రఫీ , శ్రీ నిత్య ఫీడ్ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## సర్పంచులకు ఘన సన్మానం

రాజాపూర్, ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :
మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఎన్నికైన 24 గ్రామాల సర్పంచులను మండల కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ని అన్ని గ్రామలకు చెందిన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పరిపాలనా విదానంపై అవగాహన కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉండటం చాలా దయానీయంగా ఉందని అన్నారు.

## సీజ్ చేసిన ఇసుకను అక్రమంగా తరలింపు

**- చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌కు వినతి పత్రం**
**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు**

ఉప్పునుంతల జనంసాక్షి : సీజ్ చేసిన ఇసుకను తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సోమవారం వినతి పత్రం అందజేయడం జరిగిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు తెలిపారు . ఆయన మాట్లాడుతూ దుందుభి వాగు నుండి అక్రమంగా



డంపు చేసిన 350 ట్రిప్పుల ఇసుకను రెవెన్యూ అధికారులు 31 డిసెంబర్ లో సీజ్ చేయడం జరిగిందని మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక అక్రమ రవాణా దారులు సీజ్ చేసిన ఇసుకను శనివారం 31/01/26 రోజున రాత్రి సమయంలో అక్రమంగా తరలించి లక్ష్మాపూర్ గ్రామంలో డంపు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ ఇసుక అక్రమానికి పాల్పడ్డ బాధితులపై అదేవిధంగా తరలించిన ట్రాక్టర్ల పై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందని వారన్నారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ అవసరాలకు కానీ ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కానీ ఉచితంగా సరపర చేయాలని వారు కోరారు. దుందుభి నది నుండి అక్రమ ఇసుక రవణను కాపాడవలసిన బాధ్యత సంబం ధిత శాఖ అధికారులపై ఉన్నదని లేనియెడల జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ తరపున ధర్నాలు రాస్టరోకాలు చేపడతామని వారన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ అందచేత

నారాయణపేట ఫిబ్రవరి 2(జనం సాక్షి):
నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ లో ఉన్న అభ్యర్థులకు సోమవారం సివిఆర్ భవన్ లో డిసిసి అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, టిపిసిసి సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి లు కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాం లు అందజేశారు.వార్డుల్లో ప్రచారం ముమ్మరం చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఓటర్లకు వివరించి పార్టీ అభ్యర్థులుగా ఘనవిజయం సాధించాలని ఈ సందర్భంగా వారు పార్టీ అభ్యర్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల శివకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, మాజీ మార్కెట్ చైర్మన్ సరాఫ్ నాగరాజ్, లిక్కి రఘు బాబు, తదితరులు పాల్గొన్నారు.



# మీనాక్షి నటరాజన్‌కు ఘనంగా సన్మానం

**- వెల్దండ గ్రామ సర్పంచ్ - మట్ట యాదమ్మ**

వెల్దండ ఫిబ్రవరి 02 (జనంసాక్షి)
కల్వకుర్తి నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సోమవారం మండల కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శాల్వాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,ఉప సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు బస్నామోని



శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు ముదిగొండ కవిత రమేష్, కాంగ్రెస్ పార్టీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## గ్రామల్లోని ఆణిముత్యాలను ప్రపంచానికి తెలిపే ప్రయత్నం

రాజాపూర్, ఫిబ్రవరి 2(జనంసాక్షి) : మండల పరిధిలో ని రంగారెడ్డిగూడ గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌లో జిల్లా స్థాయి క్రీడాకారులకు పాల్గొనే అవకాశం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సోమవారం ముఖ్య అథిది గా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామల్లో ఉన్న క్రీడాకారులకు ఈ టోర్నమెంట్ తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉందని, గ్రామాల్లో ఉన్న ఆణిముత్యాలను ప్రపంచానికి తెలిపే అవకాశం ఉందని అన్నారు. రంగారెడ్డిగూడ గ్రామ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ కార్యకర్తలు చిత్తనూరి రవికూమార్, వినోద్ కుమార్, వెంకటేష్,సంజీవ్, పవన్, కిరణ్,రాజు, ప్రవీణ్ ఈ కార్యక్రమంలో షాద్ నగర్ విజయ్ నగర్ కాలనీ మాజీ కౌన్సిలర్ విజయ్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మోహన్ రెడ్డి, లింగం, చక్రం రెడ్డి, జయరాంరెడ్డి, మండల పరిధిలోని తిరుమలాపూర్, రాజాపూర్, బాలానగర్, చిప్పరేవల్లి, ముదిరెడ్డి పల్లి, నవాబు పేట, బిజినేపల్లి తదితర గ్రామాలల క్రీడాకారులు పాల్గొన్నారు.





## ఘనంగా దాసరపల్లి హెచ్ఎం పదవి విరమణ

మల్దకల్ ఫిబ్రవరి 2(జనంసాక్షి)
మండల పరిధిలోని దాసరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ పనిచేస్తున్న వెంకట్రాములు పదవి విరమణ సోమ వారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డిఇఓ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 35 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను భావితరాలకు ఉన్నత విద్యావంతులుగా చేసినందుకు గ్రామ ప్రజలచే గొప్ప పని తీరుకు నిదర్శనం అని సేవలు కొనియాడుతూ శాలువతో సన్మానించారు. ఆదర్శ ఉపాధ్యాయునిగా జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు పొంది ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వీరిని కొనియాడుతూ ఎంతోమంది ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా విద్యా శాఖాధికారి విజయలక్ష్మి,మండల విద్యాశాఖ అధికారి సురేష్, అమరవాయి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నరేష్, గ్రామ సర్పంచ్ వెంకటేష్,సభ అధ్యక్షులు లక్ష్మణ, ఉపాధ్యాయులు శ్రీకాంత్,నాగరాజు,రిటైర్డ్ ఎంఈవో స్వామి,పిఎస్ హెచ్.యం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళి గౌడ్,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తిమ్మారెడ్డి,పిఆర్ టియు మండల అధ్యక్షుడు వెంకట్ రాములు, ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని అన్ని గ్రామపంచాయతీలలో తీర్మానం చేయాలి

**నీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్**

అచ్చంపేట ఫిబ్రవరి 2 (జనం సాక్షి)
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, దీనివల్ల స్థానిక హక్కులు, వనరులు దెబ్బతినే అవకాశం ఉందని తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అమలు చేయబడు తున్న ఈ విధానంపై ప్రతి గ్రామసభలో చర్చించి వ్యతిరేక తీర్మానం చేయా లని ఆమె కోరారు. గ్రామస్థాయి ప్రజాస్వామ్య వ్యవస్థ అయిన గ్రామసభల ద్వారా ప్రజల అభిప్రాయాన్ని అధికారికంగా నమోదు చేయడం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రజల జీవనోపాధి, భూములు, వనరుల పరిరక్షణ కోసం గ్రామసభలు ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించాలని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



## జహీరాబాద్ - బీదర్ రోడ్డుపై

# ఘోర రోడ్డు ప్రమాదం

### ఆటోను ఢీకొన్న ట్రక్కు

### ఘటనా స్థలంలోనే ఇద్దరి మృతి, మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

### ప్రమాదంలో వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్





న్యాల్ కల్, ఫిబ్రవరి 02, (జనం సాక్షి) : ఆటోను ఓ ట్రక్కు ఢీకొన్న ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన ప్రమాద ఘటన జహీరాబాద్ - బీదర్ రోడ్డుపై చోటు చేసుకుంది. ప్రమాదంలో న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్, ఝరాసంఘం మండలానికి చెందిన ఓ మహిళ ఆటోలోనే మృత్యువాత పడ్డారు. స్థానిక ఎస్సై సుజిత్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం సాయంత్రం గంగువార్ కూడలి నుండి ఆటోలో బీదర్ వైపు వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటోను బలంగా ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో వడ్డీ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ కమల (40), ఝరాసంఘం మండలం, బొజ్జ నాయక్ తండా కు చెందిన అంబియా నాయక్ (55) ఘటనా స్థలంలోనే మృత్యువాత పద్దారు. ఆటోలో ఉన్న మరో ఐదుగురు.. బీబీ బాయి (45), అంబి (8), కార్తీక్ (7), భువనేశ్వర్ (4)లకు తీవ్ర గాయాల అవడంతో.. బీదర్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆటోను ట్రక్కు బలంగా ఢీకొనడంతో ఆటోలోనే ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. కొంతమేరకు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రమాద ఘటన తెలుసుకున్న స్థానిక పోలీసులు.. ఘటనస్థలికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## శ్రీ మడివాళ మాచయ్య గొప్ప యోగి

**మల్దకల్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**
రజకుల ఆరాధ్య దైవం మడివాళ మాచయ్య గొప్పయోగి అని,రజకుల వృత్తిదారుల నీతి నిజాయితీ సేవ గొప్పదని చెప్పుకోవచ్చు అని మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు అన్నారు.మడివాళ మాచయ్య స్వామి జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో స్థానిక శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం వెనుకగల మడివాల మాచయ్య స్వామి దేవాలయంలో రజకులు జయంతి మహోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ ప్రహ్లాద రావుముఖ్య అతిథిగా హాజరయ్యారు. రజక సంఘం కార్యవర్గ సభ్యులు మడివాళ మాచయ్య స్వామి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లు గా రజకులు కుల వృత్తిని నమ్ముకొని ప్రజలకు ఎంతో సేవలు బట్టలు ఉతకడం,ఇస్త్రీ చేయడం చేస్తున్నారు.

బట్టలు ఉతకడానికి ధోబి ఘాట్లు,లాండ్రీ షాపులకు, స్థలాలు లేక ఉచిత విద్యుత్ లేక గ్రామ రజకులు చాలా ఇబ్బందికి గురౌతున్నారనీ , ప్రభుత్వం గుర్తించి రజకుల నుసమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ ఉప్పరి చిట్టెమ్మ గోపాల్,రజక సంఘం నాయకులు నర్సింలు,ఉరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం

**ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు**

కొండాపూర్ ఫిబ్రవరి 2 (జనం సాక్షి)
మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళాకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, హాజరై కుట్టు మిషన్ కేంద్రం గ్రామంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని మహిళాలు ఇట్టి మంచి అవకాశని వినియోగించుకొవాలని తెలిపారు. ఇట్టి సంస్థ వారు కుట్టు మిషన్ శిక్షణ పూర్తి అవగానే సబ్సిడీ ద్వారా మిషన్ లు కూడా అందజేస్తారనీ తెలిపారు కావున గ్రామంలోని ఆసక్తి కలిగిన మహిళలందరూ ఈ యొక్క మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్




కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్,గ్రామ ఉప సర్పంచ్ అక్కమొల్ల వినయ్, పంచాయతీ సెక్రటరీ నర్సమ్మ, సంస్థ ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

గద్వాల టౌన్ ఫిబ్రవరి 2 జనంసాక్షి
గద్వాల మండలం,కుర్వపల్లి గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం,కారు ఢీ కొన్నాయి.ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి వారిని స్థానికులు 108 వాహనం ద్వారా గద్వాల ఆసుపత్రికి తరలించారు.గాయపడినవారు మల్దకల్ మండలం,మల్లెందొడ్డి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

# పాలెం డిగ్రీ కళాశాల అడ్మిషన్ బ్రోచర్లు, క్యాలెండర్ విడుదల

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 (జనంసాక్షి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) 2026--27 నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ బ్రోచర్లు, అకాడమిక్ క్యాలెండర్లను రాష్ట్ర ఉన్నత విద్యామండలి జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ డి.ఎస్.ఆర్. రాజేందర్ సింగ్, ప్రొఫెసర్ పి.బాల భాస్కర్, అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ వి.రాజేందర్ ప్రసాద్‌లు విడుదల చేశారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్లు మాట్లాడుతూ, పాలెం డిగ్రీ కళాశాల విద్యా నాణ్యతను నిరంతరం మెరుగుపరుస్తూ గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. రాబోయే విద్యా సంవత్సరాల్లో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నూతన కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న కమిషనర్‌గారికి, జాయింట్ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.తమ కళాశాలలో బి.ఎస్‌సి (మ్యాథ్స్), బి.ఎస్‌సి (ఫిజికల్ సైన్స్), బి.ఎస్‌సి (లైఫ్ సైన్స్), బి.ఎస్‌సి (హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్), బీకాం,బీకాం (బిఎఫ్ఎస్ఐ), బీఏ, బీబీఏ, బిఏఎల్ వంటి కోర్సులు ఆంగ్లం మరియు తెలుగు మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని, ఎంఏ తెలుగు కోర్సు కూడా విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ కళాశాలలో విద్యాభ్యాసం చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.

